MyCARE


With me, every step of the way



"సైట్ రొటేషన్ యొక్క ప్రాముఖ్యత కారణంగా, '**లైపోహైపర్ట్రోఫీ**' అంటే ఏమిటో మరియు దానిని ఎలా కనిపెట్టాలో **అన్నది అర్థం చేసుకుందాం.**"


USV

**లైపోహైపర్‌ట్రోఫీ (LIPO)** అంటే చర్మం కింది భాగంలో **అసాధారణంగా కొవ్వు పేరుకోవడం.** శరీరంలోని మిగతా చర్మం కన్నా ఈ చర్మం ముద్దగాను మరియు దృఢంగాను అనిపిస్తూంది; ఇది సాధారణంగా చర్మంపైన అదే చోట అనేక ఇంజెక్షన్లు ఇస్తూ ఉంటే, కొంత కాలానికి సంభవిస్తుంది.




**గమనిక:** లైపో సైట్స్ (చోట్ల)లో నొప్పి అనుభూతి తగ్గుతూ వస్తుంది; ఇది ఒక సూచిక కావచ్చు.

**లైపోలు ఇన్సులిన్ సరిగ్గా పనిచెయ్యకుండా ఆపుతాయి.** చర్మం కనక ముద్దగా అయినప్పుడు, ఇన్సులిన్‌ని ఆ ముద్దగా ఉన్న చోట ఇంజెక్షన్ ఇస్తే, **అది స్థిరంగా గ్రహించబడదు.**



అంటే దీని అర్థం, **ఇన్సులిన్ గ్రహింపబడడానికి చాలా సమయం పడుతుంది,** ఇది అధిక రక్తపు గ్లూకోజు స్థాయిలకు దారితీస్తుంది లేదా **చాలా త్వరగా గ్రహింపబడుతుంది,** ఇది హైపోగ్లైసీమియాకి దారి తీస్తుంది.




క్రమబద్ధంగా ఇంజెక్షన్ ఇచ్చే చోట్లని పరీక్షించుకోవడం ద్వారా, **లైపో ఏర్పడడాన్ని గుర్తింపు చెయ్యడం ముఖ్యం.**




# ఒకలైపోని కనిపెట్టడం ఎలా?

మీరు ఇంజెక్షన్ ఇచ్చే చోట్ల చుట్టూ మరియు పైన, **సంకోచించే దుస్తులు** ఏవైనా ఉంటే వాటిని **తీసెయ్యండి**



ఒక నిడుపాటి అద్దం ముందు


**మిమ్మల్ని మీరు గమనించుకోండి**



**ఇంజెక్షన్ ఇచ్చే చోట చుట్టూ రెండు వేళ్ళను ఉంచండి.** వలయాకారంలో తిప్పుతూ, క్రింది వైపు లేదా కొవ్వు లేయర్‌లో లోతుగా నొక్కిపెట్టండి.




మీరు కనక ఒక జెల్‌ని కానీ, మాయిశ్చరైజర్ని కానీ ఈ పరీక్షా స్థానంలో వాడితే, **మీకు ఈ పరీక్ష సులువుగా** మరియు సౌకర్యంగా **అనిపించవచ్చు.**




**గమనిక:** మీరు స్నానం చేస్తున్నప్పుడు, సబ్బు రాసుకున్న చర్మంపైన కూడా చెయ్యవచ్చు.

ఒకవేళ లైపో కనక లేకపోతే, ఒకవేళ మీ టిష్యూ కనక ఆరోగ్యవంతమైనది అయితే, **మీ వేళ్ళు మెత్తటి కొవ్వు టిష్యూని పిండుతాయి.**




ఒకవేళ లైపో కనక ఉంటే, **మీ వేలుకి ఒక గట్టిగా ఉన్న/ రబ్బరులా వున్న టిష్యూ అవరోధం** తెలుస్తుంది.




# లైపోహైపర్ట్రోఫీని అరికట్టడం


**అదే చోట పదే పదే ఇంజెక్షన్లు ఇచ్చుకోకండి** మరియు సైట్ రొటేషన్ని అనుసరించండి. **పోయినసారి ఇంజెక్షన్ పాయింటునుండి ఒక వేలు దూరంలో** ఇంజెక్ట్ చేసుకోండి.



ఒకే ఒకసారి వాడే సూదులని వాడడాన్ని **ప్రయత్నించి పాటించండి**




ముద్దలు ఉన్నాయా అని క్రమబద్ధంగా ఇంజెక్షన్ **ఇచ్చేచోటుని పరీక్షించండి.**



# లైపోహైపర్ట్రోఫీ ఉంటే ఏం చెయ్యాలి ?

ఇంజెక్షన్ ఇచ్చే చోటు పూర్తిగా నయమయ్యేవరకు, **అదే చోట ఇంజెక్ట్ చెయ్యకండి.** దీనికి 2-3 నెలలు పట్టవచ్చు.



**ఒకవేళ మీరు ఇంజెక్షన్ ఇచ్చే చోట్లలో, ఏవైనా ముద్దలు, బుడిపెలు లేదా వాపుని చూస్తే,** మీ డాక్టరుకి లేదా **MyCARE** డయాబిటీస్ ఎడ్యుకేటర్‌కి వెంటనే తెలియజెయ్యండి.



"మరింత సమాచారానికి,
మీ డాక్టర్ని లేదా మీ
**MyCARE డయాబెటీస్
ఎడ్యుకేటర్‌ని** సంప్రదించండి"



# MyCARE

With me, every step of the way

## Reference


1. Gentile, S., Guarino, G., Giancaterini, A., Guida, P., Strollo, F., & AMD-OSDI Italian Injection Technique Study Group (2016). A suitable palpation technique allows to identify skin lipohypertrophic lesions in Insulin-treated people with Diabetes. SpringerPlus, 5, 563. https://doi.org/10.1186/s40064-016-1978-y

2. Diabetes.co.uk . Lipohypertrophy - Injections and Lumpy Skin (2019). Available at https://www.Diabetes.co.uk/conditions/lipohypertrophy.html

3. Tandon N, Kalra S, Balhara YPS, et al. Forum for Injection Technique and Therapy Expert Recommendations, India: The Indian Recommendations for Best Practice in Insulin Injection Technique, 2017. Indian J Endocrinol Metab. 2017;21(4):600-617. doi:10.4103/ijem.IJEM_97_17


Issued in Public Interest by USV

The guide/presentation/content/literature is for general information, guidance and educational purposes only and is not complete or exhaustive. The guide /presentation/content/literature is not intended or implied to replace or substitute any current practice and or advice/guidance/diet provided by healthcare professionals. This guide/presentation/content/literature does not constitute any treatment/therapy/medication/diet/opinions for any patients who are on diabetes medication, the patients are required to prior consult their healthcare professional before acting on any change on treatment/therapy/ medication/diet and/or opinions. USV Private Limited makes no representations as to accuracy, completeness, correctness, suitability or validity of any information contained in this guide/presentation/content/ literature and will not be liable for any losses, injuries or damages arising from its use.